PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 122 | 16 ఆదివారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



## చేతిలో జాతీయ జెండా.. గుండెలో బలమైన ఎజెండా

-
దేశంకోసం త్యాగం చేసిన వారి స్ఫూర్తితో ముందుకు సాగాలి - అమరావతిలో తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక - జెండా అవిష్కరించి...ప్రసంగించిన సిఎం చంద్రబాబు

**అమరావతి,ఆగస్ట్15( ప్రజా సీమ )**

మన చేతిలో జాతీయ జెండా ఉండాలి.. మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్య్ర వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై జాతీయ జెండాను ఎగుర వేశారు.ఏపీ రాజధాని అమరావతిలో తొలిసారిగా స్వాతంత్య్ర వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది.
...మిగతా 2 లో...

## చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మించుకునే రోజు

- కులం, మతం లేని ఏకైక జాతీయ పండుగ జెండా ఃపండుగ
- ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
- అన్నిరంగాల్లో ఎపిని ముందువరసలో నిలబెట్టే ప్రయత్నం
- విజయవాడలో జెండా ఆవిష్కరణలో మంత్రి లోకేశ్



**విజయవాడ,ఆగస్ట్15( ప్రజా సీమ )**

ఆగస్టు 15 ఓ తేదీ మాత్రమే కాదని.. చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మి ంచుకునే రోజు అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ కులం, మతం లేని ఏకైక జాతీయ పండుగ జెండా పండుగ అనిఅన్నారు. ఎన్టీఆర్ జిల్లా తరపున నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని.. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ..
...మిగతా 2 లో...

## సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం

- భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం
- అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం
- యువత ఓ గంట సమయం కేటాయిస్తే చాలు
- జనగణనలో ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి
- దానితోనే దేశ అభివృద్ధి ప్రణాళికలు రచించగలం
- ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు
- ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే



**న్యూఢిల్లీ,ఆగస్ట్15( ప్రజా సీమ )**

భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్నిరంగాల్లో దూసుకుపోయే సమర్థత ఉందని ప్రధాని మోడీ అన్నారు. సవాళ్లు స్వీకరించి ముందుకు సాగడం ద్వారా మనమేంటో సత్తా చూసగలమన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యవత చురుగ్గా పాల్గొనాలని మోదీ



## ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోదీ

- వరుసగా 13వసారి జెండా ఆవిష్కరణ
- తొలిసారిగా పూర్తిస్థాయి వందేమాతర గీతాలపన
- పూలవర్షం కురిపించిన వాయుసేన హెలికాప్టర్లు

**న్యూఢిల్లీ,ఆగస్ట్15( ప్రజా సీమ )**

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజధాని ఢిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. ఢిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు. అనంతరం జాతీయ గీతం 'జనగణమన'ను ఆలపించారు. ఆ సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని.. మరొకటి 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాను మోసుకెళ్లాయి. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే.
...మిగతా 2 లో...

## చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది: ఇంటర్న్‌లకు నిర్మలా సీతారామన్ కీలక సందేశం

- ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో నిర్మలా సీతారామన్ సమావేశం
- ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలని నిర్మల సూచన
- మనం చేసే తప్పు ఇతరులకు నష్టం కలిగించవచ్చన్న నిర్మల



## రాష్ట్రవ్యాప్తంగా క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్

- రాజమహేంద్రవరంలో సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకు
- ఆరు ప్రధాన క్లస్టర్ల పరిధిలో వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి
- 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు తీరనున్న ముడి సరుకు సమస్య

**రాజమహేంద్రవరం, ఆగస్టు 15 ( ప్రజా సీమ )**

మన సాంస్కృతిక, వారసత్వ సంపద అయిన హస్తకళల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పరిధిలోని ధవళేశ్వరం వద్ద అటవీ శాఖ ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకును శాసన మండలి సభ్యులు, స్థానిక శాసన సభ్యులు, అటవీశాఖ ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించారు.
...మిగతా 2 లో...



## ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్

కాకినాడలో జెండా ఆవిష్కరించిన డిప్యూటీ సిఎం పవన్

**కాకినాడ,ఆగస్ట్15(( ప్రజా సీమ ) :**

బలమైన, సమర్థ దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందన్నారు. వికసిత్ భారత్ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ తనదైన పాత్ర పోషిస్తోందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవాగుతామని పేర్కొన్నారు. కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతరందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్య్రం కోసం పోరాడితే.. ఒక తరం స్వాతంత్ర్యాన్ని కాపాడిందన్నారు.
...మిగతా 2 లో...

# సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం

మొదటిపేజీ తరువాయి

'నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోదీ పేర్కొన్నారు. అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. 'సంవత్స రాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని సూచించారు. తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాస్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు. మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు. క్రెడిట్ వారే తీసుకున్నా ఫర్వాలేదని, కానీ బిల్లు పాసయి మహిళలకు గౌరవం దక్కాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. భారత్ ఇకపై చిన్న కలలతో ముందుకు వెళ్లలేదని, ఆలోచనా పరిధి విస్తృతం చేసుకునేందుకు ఉన్నత లక్ష్యాలు అవసరమని మోదీ పిలుపునిచ్చారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు ప్రపంచం మన వైపు చూసే తీరే మారుతుందని పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారడి జీవించలేమని, స్వయం సమృద్ధి సాధించాలన్నారు. టెక్ ప్రపంచంలో చిప్‌ల విలువను భారతదేశం అర్థం చేసుకుంటోందని, అందుకే మూడు సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. సమీప భవిష్యత్తులో మరిన్ని సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పుడు ప్రతిభారతీయుడు స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ హయాంలో 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. అభివృద్ధి దిశగా దృఢ సంకల్పంతో పయనిస్తోన్న 140 కోట్ల మంది భారతీయులను ఆపడం అసాధ్యం అని పేర్కొన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల సంభవించిన విపత్తుల గురించి ప్రస్తావించారు. బాధిత కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుందని సంఘీభావం తెలిపారు. దేశంలో 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్తున్నాం. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ ద్వారా వంటగ్యాస్ సరఫరా చేస్తున్నాం. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం. వంద గిగావాట్ల అణు ఇంధనం సాధించడం మనలక్ష్యం అన్నారు. ఇటవలే హైడ్రోజన్ రైలును విజయంతంగా నడిపించాం. 90 ఏళ్లలో 30 శాతం మాత్రమే రైళ్ల ఎలక్ట్రిఫికేషన్ జరిగింది. 10 ఏళ్లలో 70 శాతం రైళ్ల ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేశాం. ఇటీవలే హైడ్రోజన్ రైలును విజయవంతంగా నడిపించామని అన్నారు. 50 లక్షల ఇళ్లకు సౌరశక్తి విద్యుత్ అందిస్తున్నాం. దేశంలో ఐదు న్యూక్లియర్ రియాక్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మోదీ తెలిపారు. అయితే స్వాతంత్య్ర వేడుకల్లో ఈసారి కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. సీటింగ్, ఇతర ప్రొటోకాల్స్ వారి పదవులకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వారు వరుసగా రెండోసారి గైర్హాజరయ్యారు.

# ఎర్రకోటపై జెండా ఎగరేసిన

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలోనే జాతీయ గీతం 'జన గణ మన'తో పాటు వందేమాతరానికి ప్రభుత్వం సమాన హోదా కల్పిస్తూ చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం.. 'వందేమాతరం'ని అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా ఇకపై చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు. స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రముఖ సెర్చ్ ఇంజిన్ సంస్థ గూగుల్ ప్రత్యేక డూడుల్‌ను రూపొందించింది. ఇది భారతీయ వస్త్ర కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, వైవిధ్యాన్ని చాటిచెబుతోంది. 22 విభిన్న ప్రాంతీయ వస్త్ర సంప్రదాయాలను తెలియజేసే డిజైన్‌లు అందులో కనిపిస్తున్నాయి. చేతితో నేసిన ఈ వస్త్రాల డూడుల్ దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు, రైతులు, బ్లాక్-ప్రింటర్ల సామూహిక శ్రమను ప్రతిబింబిస్తోంది. జెండా ఎగురవేయడానికి ముందు ప్రధాని మోదీ రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రకోట వద్ద గౌరవవందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలు ప్రారంభమైన సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. స్వాతంత్య్ర దినోత్సవం రోజున మోదీ జెండా ఎగురవేయడం ఇది 13వసారి కావడం విశేషం. జెండా ఎగురవేసిన అనంతరం ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ రోజు మనమంతా 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ప్రతి హృదయంలో 'వందేమాతరం' ధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోంది. కొత్త తీర్మానాలతో సరికొత్త ఉత్సాహంతో దేశం ముందుకు సాగుతోంది. గతంలో ఐదు బలహీన దేశాల జాబితాలో ఉన్న భారత్.. 12 ఏళ్ల తర్వాత ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా మారింది' అని మోదీ అన్నారు.

# చేతిలో జాతీయ జెండా..గుండెలో బలమైన ఎజెండా

మొదటిపేజీ తరువాయి

రాయపూడిలోని పరేడ్ గ్రౌండ్‌లో స్వర్ణాంధ్ర-2047 థీమ్‌తో వేడుకలు నిర్వహించారు. రాజధానిలో జరుగుతోన్న 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుక జరిగే వేదిక వద్దకు సీఎం కాన్వాయ్‌తో బుల్లెట్ ఎస్కార్ట్ చేరుకుంది. ఈ సందర్భంగా సీఎంకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీసు దళాల గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. ఏపీఎస్పీ సహా వివిధ పోలీసు దళాల సన్నద్ధతను చంద్రబాబు సమీక్షించారు. అనంతరం పోలీసు బలగాలు, ఎన్సీసీ క్యాడెట్లు, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళం.. మార్చ్ పాస్ట్ నిర్వహించాయి.

డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సీఎంకు స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు నేల కూడా స్వాతంత్య్ర సమరంలో తనదైన ముద్ర వేసిందన్నారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేళ ఏపీ ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్య్రమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమేనన్నారు. దేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం తీసుకొచ్చింది. నా దేశం, నా బాధ్యత అని ముందుకుసాగాలి. దేశం నాకు ఏం చేసిందని కాదు... దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలని కోరారు. 2047 నాటికి వికసిత్ భారత్... స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 100 ఏళ్ల స్వాతంత్య్ర వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్య్రం నుంచి సమృద్ధి వైపు... వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలన్నారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది: ఇంటర్న్‌లకు నిర్మలా సీతారామన్ కీలక సందేశం

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్) కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె యువతకు ముఖ్యమైన సందేశం ఇచ్చారు. "మీరు ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలి. ఎందుకంటే చిన్న తప్పు కూడా వేరొకరికి తీవ్ర పరిణామాలు కలిగించవచ్చు" అని ఆమె చెప్పారు. మోటార్‌సైకిల్ తయారీలో ఒక చిన్న భాగంలో తప్పు జరిగితే, కొనుగోలు చేసిన వ్యక్తికి ప్రమాదం, నష్టం కలగవచ్చని ఉదాహరణగా చెప్పారు. బ్యాంకింగ్ రంగంలో కూడా ఒక వెయ్యి రూపాయల బదులు లక్ష రూపాయలు పంపితే నష్టం ఎవరికి వస్తుందని ప్రశ్నించారు. డిజిటల్ సమాచారం నిర్వహణలో తప్పు జరిగితే కస్టమర్‌కు కొత్త సమస్యలు వస్తాయని హెచ్చరించారు. "మీరు నష్టపోరు, వేరొకరు భరించాల్సి వస్తుంది. కాబట్టి ప్రతి క్షణం పరిపూర్ణంగా పని చేయండి" అని ఆమె సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుంచి వచ్చిన ఇంటర్న్‌లు పరిశ్రమ అనుభవం, నైపుణ్యాలు సంపాదిస్తున్నారని నిర్మలా సీతారామన్ అభినందించారు. పీఎంఐఎస్ పథకం ద్వారా యువతకు భారత్‌లోని టాప్ 500 కంపెనీల్లో 12 నెలల హ్యాండ్స్-ఆన్ అనుభవం లభిస్తోందని, విద్యా-పరిశ్రమ మధ్య గ్యాప్‌ను తగ్గించడమే దీని లక్ష్యమని తెలిపారు.



# చరిత్రను గుర్తుచేసుకొనే..

## భవిష్యత్తును నిర్మించుకునే రోజు

ఇక్కడ వాతావరణం చూశాక స్కూల్ రోజులు గుర్తుకు వచ్చాయని తెలిపారు. జెండాలు కట్టి, పోటీల్లో పాల్గొని జెండా పండుగ రోజు బహుమతులు అందుకునే వాళ్లమని చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు. ప్రతి ఇంటి పైనా జాతీయ జెండా ఎగురవేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని తెలిపారు. విద్యా రంగంలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొస్తోందన్నారు. పాఠ్యపుస్తకాలపై సీఎం ఫొటో, తన ఫొటో లేదని, ర్యాంకులు సాధించిన విద్యార్థుల ఫొటోలను వేశామన్నారు. విద్యను ఉపాధి రంగానికి అనుసంధానం చేస్తున్నాం. రాజధాని అమరావతికి కేంద్రం చట్టబద్ధత కల్పించింది. పోలవరం నిర్మాణం, విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్ సాధించాం. అభివృద్ధి, సంక్షేమం మన ప్రభుత్వానికి జోడెద్దులు. పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చి రాష్ట్రానికి చిరునామాగా మారాయి. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఇంకా ఎన్నేళ్లు ఉద్యోగాలు, ఉపాధి కోసం పక్క రాష్ట్రాల వైపు చూస్తాం? అన్నిరంగాల్లో ఏపీని ముందువరుసలో ఉంచేందుకు కృషి చేస్తున్నాం. కులం, మతం, ప్రాంతాలకతీతంగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని ప్రమాణం చేద్దాం. కసితో, పట్టుదలతో పనిచేద్దాం. పక్క రాష్ట్రాలు మనవైపు చూసేలా అభిఅనేక సంస్కరణలు తీసుకొచ్చామని వెల్లడించారు. 'మహిళలను గౌరవించండి.. భరోసా కలిగించండి' అని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టామని.. అనేక ఖాళీలను భర్తీ చేసేలా ముందుకు సాగుతున్నామని లోకేశ్ వెల్లడించారు. ప్రధాని మోదీ అండగా ఉంటూ అన్ని విధాలా సహకారం అందిస్తున్నారన్నారు. అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించారని తెలిపారు. పోలవరం పూర్తి చ్చన్ని నాశనం చేసిందని విమర్శించారు. 2024 తరువాత సీఎంగా చంద్రబాబు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఏడు పదులు దాటినా కుర్రాడిలా పరుగులు పెడుతున్నారని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇచ్చామని, పోలీసు శాఖలో ఖాళీలు భర్తీ చేశామన్నారు. గూగుల్ తెచ్చిన సమయంలో ఎంతో ఆనందం కలిగిందని అన్నారు. చంద్రబాబు అభినందిస్తారనుకుంటే.. లక్ష్యాన్ని నిర్దేశిరచారని తెలిపారు. ఏపీలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ భక్తితో పాటు రాష్ట్ర భక్తి కూడా ఉండాలన్నారు. నేడు భారతదేశం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతోందని.. ఏపీ కూడా అదే స్థాయిలో అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లడం కాదని.. అమరావతి, విశాఖపట్నం, కర్నూలులో ఉద్యోగాలు చేయాలని యువతకు పిలుపునిచ్చారు. కసితో పని చేసి 2047 నాటికి వికసిత ఏపీని సాధించాలన్నారు. స్వర్ణాంధ్రకు తగ్గట్టుగా ఎన్టీఆర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. పక్క రాష్ట్రం వాళ్లు అసూయపడేలా ఏపీ అభివృద్ధి చెందాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమ, కలెక్టర్ లక్ష్మీశా, సీపీ రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# రాష్ట్రంలో బ్రిటీష్ పాలనను తలపించేలా పక్షపాత వైఖరి.. ప్రశ్నిస్తే కేసులా?: స్వాతంత్య్ర వేడుకల్లో బొత్స

మొదటిపేజీ తరువాయి

తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావుతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రస్తుత పాలనా తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాలనలో ఎలాంటి పక్షపాతం ఉండకూడదని, కానీ దురదృష్టవశాత్తూ రాష్ట్రంలో 'మనవాడా.. కాదా' అని చూసి సంక్షేమ పథకాలను అందించే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులపై కేసులు పెడుతున్న తీరు మళ్లీ బ్రిటీష్ పాలనను తలపిస్తోందని, మన పూర్వికులు ప్రాణాలర్పించి తెచ్చిన స్వాతంత్య్ర స్ఫూర్తి ఇదేనా అని నిలదీశారు. పోలీసులు అధికార పార్టీ నాయకుల వైపు కాకుండా ప్రజల పక్షాన నిలబడాలని సూచించారు. ఓటు వేసినా, వేయకపోయినా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే నిజమైన పరిపాలన అని బొత్స స్పష్టం చేశారు. జగన్ హయాంలో విద్య, వైద్యం, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పేదరికం లేని సమాజ స్థాపన కోసం పాలన సాగిందని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే అని భావిస్తోందని... పేదలకు విద్య, వైద్యం అందించడంలో, యువతకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.



# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకం

పీఠాధిపతి - డా. ఉమర్ ఆలీషా పిఠాపురం,(ప్రజా సీమ )

డా. ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా డా. ఉమర్ ఆలీషా మాట్లాడుతూ బాల్యం నుంచే విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. కుల, మత, భాషా భేదాలకు అతీతంగా దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని అన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, ప్రదర్శనలతో అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ హుస్సేన్ షా మాట్లాడుతూ మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు తదితర స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను దేశం కోసం త్యాగం చేసి స్వాతంత్ర్య సాధనకు కృషి చేశారని గుర్తుచేశారు. నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే వారి త్యాగాలే కారణమన్నారు. విద్యార్థులు విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చని, మంచి జీవితానికి మంచి విద్య ఎంతో అవసరమని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించేందుకు ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. స్కూల్ డైరెక్టర్ శ్రీమతి అఫ్సాన్ షానవాజ్ మాట్లాడుతూ భారతదేశం ఒకప్పుడు అత్యంత



సుసంపన్నమైన దేశంగా ఉండేదని, వ్యాపార నిమిత్తం వచ్చిన బ్రిటిష్ వారు దాదాపు రెండు శతాబ్దాల పాటు దేశాన్ని పాలించారని తెలిపారు. వారి పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో సమరయోధులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ హుస్సేన్ షా, డైరెక్టర్ శ్రీమతి అఫ్సాన్ షానవాజ్, శ్రీ కబీర్ షా, శ్రీ పేరూరి సూరిబాబు, శ్రీ ఎన్.టి.వి. ప్రసాద్ వర్మ, శ్రీ ఎ.వి.వి. సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు కొండారెడ్డి ను పరామర్శించిన వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు రామిరెడ్డి ధ్వజారెడ్డి.

రైల్వే కోడూరు ( ప్రజా సీమ )

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలానికి చెందిన మల్లు కొండారెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆసుపత్రికి వెళ్లి మల్లు ను పరామర్శించిన వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఈ సందర్భంగా మల్లు కొండారెడ్డి కి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ ను కోరారు.మల్లు కొండారెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆకాంక్షించారు, మల్లు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శివ సాయి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరికృష్ణ రెడ్డి,ఆర్వి రమణ, రమణ రెడ్డి, కంభం శ్రీనివాసులు రెడ్డి,బై రెడ్డి అనిల్ రెడ్డి,కుమార్, నాగేంద్ర మరియు పార్టీ నాయకులు పాల్గొనారు.



## కలెక్టర్ నుండి నుండి ప్రశంసా పత్రం పొందిన రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు, ఎస్పై కే వినోద్ కుమార్.

రైల్వే కోడూరు (ప్రజా సీమ )

తిరుపతి జిల్లా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి, అంకితభావంతో మరియు మెచ్చుకోదగిన సేవలు అందించిన రేణిగుంట సబ్ డివిజన్‌కు చెందిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా యంత్రాంగం ప్రశంసా పత్రాలను అందజేసింది. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, విధి నిర్వహణలో అప్రమత్తత మరియు బాధ్యతాయుతమైన సేవలను గుర్తించి ఈ ప్రశంసా పత్రాలను అందజేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా ఎస్పీల నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు, చిట్వేల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ కె వినోద్ కుమార్ , పుల్లంపేట ఏఎస్ఐ యు సుబ్బయ్య, కోడూరు పి సి, ఏవి చలపతి, ఓబులవారిపల్లి హెడ్ కానిస్టేబుల్ కే బ్రహ్మానందరెడ్డి శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, విధి నిర్వహణలో అప్రమత్తత మరియు బాధ్యతాయుతమైన సేవలను గుర్తించి ఈ ప్రశంసా పత్రాలను అందజేశారు. రేణిగుంట సబ్ డివిజన్‌కు చెందిన అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడంపై జిల్లా యంత్రాంగం అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా రేణిగుంట ఎస్‌డీపీవో శ్రీ వై. శ్రీనివాసరావు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా, పోలీసు సిబ్బంది సేవలను గుర్తించి ప్రోత్సహిస్తున్న తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులు, సిబ్బందిని ఎస్‌డీపీవో అభినందిస్తూ, ఈ గుర్తింపు వారికి మరింత బాధ్యతను, ఉత్సాహాన్ని కలిగిస్తుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విధి నిర్వహణలో మరింత అంకితభావంతో పనిచేసి ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. రేణిగుంట సబ్ డివిజన్‌కు చెందిన పోలీసు అధికారులు, సిబ్బందికి లభించిన ఈ గుర్తింపు పోలీస్ శాఖలోని ఇతర సిబ్బందికి కూడా స్ఫూర్తిదాయకమని ఎస్‌డీపీవో పేర్కొన్నారు.

## గుర్రంకొండ కాంగ్రెస్ కార్యాలయంలో పంద్రాగష్ట్ వేడుకలు

### - హాజరైన డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్

గుర్రంకొండ (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా,పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం డీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సమీరుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు గాజుల భాస్కర్ హాజరయ్యారు.ఇందులో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జండా వందనం చేశారు.ఈ సందర్భంగా గాజులు భాస్కర్ మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో ఇండియన్ నేషనల్ పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు.ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలతో భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ మైనారిటీ ఉపాధ్యక్షులు హీదాయతుల్లా,కలిచర్ల మస్తాన్ రెడ్డి,గౌస్,ఖాజా తదితరులు పాల్గొన్నారు.



## పిఠాపురం టీడీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పిఠాపురం: (ప్రజా సీమ )



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌వీఎస్ఎన్ వర్మ కుమారుడు గిరీష్ వర్మ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు.అనంతరం పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గిరీష్ వర్మ మాట్లాడుతూ ప్రజలందరికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో టీడీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా జరిగాయి.

## పాడా ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పిఠాపురం (ప్రజా సీమ )

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా ) ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా గౌరవ పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఎన్.వి. శివరామ్ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ సమైక్యత, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందిస్తూ, పిఠాపురం ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జి. రామ్ కుమార్, డిప్యూటీ ఎం.పి.డి.ఓ. ఎన్. శ్రీనివాస్, ఎన్.సి.సి. సిబ్బంది మరియు పాడా సిబ్బంది పాల్గొన్నారు.



## వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు రామిరెడ్డిధ్వజారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు.

రైల్వే కోడూరు (ప్రజాసీమ) :

ఆగస్టు 14 శుక్రవారం రోజున ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న వైసీపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోడూరు మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డిని ఘనంగా సత్కరించి, శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు. ఈ సందర్భంగా రామిరెడ్డి ధ్వజారెడ్డి కి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, నిరంతరంగా కొనసాగిస్తున్న ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు కలియుగ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఆయనకు కలగజేయాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శివ సాయి , హరికృష్ణ రెడ్డి, షఫీ, ఆర్ వి రమణ, గోపి, సుబ్రహ్మణ్యం రాజు, మందల శివయ్య, కుమార్, నాగేంద్ర, కంభం శ్రీనివాసులు రెడ్డి, బై రెడ్డి అనిల్ రెడ్డి మరియు కార్యకర్తలు మరియు




అభిమానుల సమక్షంలో ఈ కార్యక్రమం ఆత్మీయంగా జరిగింది.

## పూర్వ విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న పూర్వ

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

పుల్లంపేట మండలంలోని ఎస్‌బీవీడీ సభ హైస్కూల్‌లో పదో తరగతిలో ప్రథమ శ్రేణి మార్కులు సాధించిన విద్యార్థులను 1988--93 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రతిభా పురస్కారాలతో సత్కరించారు. తాము చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ ఏడాది ప్రథమ బహుమతిగా బి.కార్తీక రూ.15,000, ద్వితీయ బహుమతిగా పి. భార్గవ్‌కు రూ.12,500, తృతీయ బహుమతిగా రోహిత్ కు రూ.10,000 నగదు పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు భవిష్యత్తులోనూ తమ వంతు సహకారం కొనసాగిస్తామని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళి, కరస్పాండెంట్ శ్రీరాములు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు దాతృత్వంతో ముందుకు వచ్చి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. తాము చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తున్న పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రసాద్ బాబు, మారే రవికుమార్, మునగపాటి శ్రీను, సుధాకర్ రెడ్డి, చెంగల్ రెడ్డి. మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అట్టడుగు వర్గాల కోసంమరో స్వాతంత్ర పోరాటం చేద్దాం

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా కాకినాడ జిల్లాలో సిపిఐ ప్రతిజ్ఞ...లు

పిఠాపురం, (ప్రజా సీమ )

స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటికీ దేశంలో , భూమి లేని పేదలు లక్షలాది కుటుంబాలు ఉన్నారని ఆకలి చావులు ఆగలేదని అట్టడుగు వర్గాల కోసం మరో స్వతంత్రం పోరాటం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు శనివారం ఉదయం స్థానిక ఆర్ ఆర్ పార్క్ లో 80 వ స్వాత్రంత్రం దీనోత్సవం వేడుకలు సందర్భం గా సీపీఐ పట్టణ కార్యదర్శి శాఖ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం తాటిపాక మధు ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం ఈ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు కి నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు స్వాతత్రం పోరాటంలో సిపిఐ కీలక పాత్ర పోషించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు దేశ స్వాతంత్రం కోసం ఏనాడు పోరాడని ఆర్ ఎస్ ఎస్ బిజెపి నేడు దేశ భక్తి కోసం మాట్లాడటం సిగ్గు చేటు అని ఆయన విమర్శించారు నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని దివాలా దిశగా తీసుకెళ్లిందని అన్నారు స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దేశంలోని అట్టడుగు వర్గాల ప్రజలు ఇప్పటికీ అట్టడుగు వర్గాలుగానే మిగిలిపోయారని అన్నారు.ఈ దేశ ప్రజలు భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, భారత రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక, ప్రజాస్వామిక, సామ్యవాద విలువలను రక్షించుకోవడానికి, దేశ ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి, భావ ప్రకటన, విశ్వాస, ఆరాధనలలో స్వేచ్ఛను కాపాడుకోవడానికి పూనుకోవాలని ఆయన అన్నారు దేశ స్వాతంత్రాన్ని, సమైక్యతను, సౌభ్రాతృత్వాన్ని సంరక్షించుకోవడానికి



పునరంకితమవుతామని, పిలుపు నిచ్చారు మార్పు కావాలి--మార్పు రావాలి" అనే నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, పాలకులు అనుసరిస్తున్న అనాలోచిత, తిరోగమన విధానాలను ఎండగట్టేందుకు సెప్టెంబర్ 1 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రజా వ్యతిరేక నిర్ణయాలను, మతోన్మాద చర్యలను, ప్రైవేటీకరణ యత్నాలను తిప్పికొట్టేందుకు, ప్రజల మాన, ప్రాణ, హక్కుల రక్షణ కోసం, శాంతి, సమానత, సామరస్యాన్ని పరిరక్షించేందుకు సిపిఐ సారథ్యంలో కమ్యూనిస్టులుగా ప్రజల తరపున ఉద్యమిస్తామని మధు అన్నారు సిపిఐ పట్టణ కార్యదర్శి శాఖ రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనఆర్, సురవరపు ధరణి రావడం సంతోషంగా ఉందన్నారు. ఎన్ని స్వాతంత్ర దినోత్సఎలు జరుగుతున్నా కార్మికులు కు న్యాయం జరగడం లేదన్నారు పేదవాడు మరింత పేదవాడిగా మారాడని ఆవేదన వ్యక్తరేశారు ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ కేత అరుణ, డీఎచ్పీఎస్ ప్రెసిడ్ మున్సిపల్ నాయకులు నగర ప్రముఖులు సానిటరీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నిసార్ అహమ్మద్

### - నేతన్న సేవలో పథకంలో అవినీతి,మున్సిపల్ ఎన్నికలపై చర్చ

### - పార్టీ మరింత బలోపేతంపై దృష్టి సారించాలని సూచన

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె నియోజకవర్గంలో వైసీపీ బలోపేతం,నేతన్న సేవలో పథకంలో జరిగిన అవినీతి,రాబోయే మున్సిపల్ ఎన్నికలపై రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డితో మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ చర్చించారు.శనివారం నిసార్ అహమ్మద్ ఆద్వర్యంలో తిరుపతిలోని స్వగృహంలో మదనపల్లె వైసిపి శ్రేణులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఇప్పటి నుంచే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి సూచించారని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిసార్ అహమ్మద్ తెలిపారు.ముందుగా నిసార్ అహమ్మద్ రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డిని కలిసి దుశ్శాలువతో సన్మానించి,పూలబోకెలు అందించారు. అనంతరం మదనపల్లెలో తాజా రాజకీయ పరిస్థితులు చర్చించారు.తనను కలిసిన వారికి స్పష్టమైన సూచనలు చేశారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని,గ్రామస్థాయి లో పార్టీ నాయకులు,కార్యకర్తలను కలుపుకుని వెళ్లి పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.రెండున్నర సంవత్సరాలలో



కూటమి ప్రభుత్వంపైన ప్రజలలో వున్న అభిప్రాయం,ప్రజా వ్యతిరేకత,నేతన్న సేవలో పథకంలో నెలకొన్న అవినీతి గురించి నిసార్ అహమ్మద్ వివరించారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు పెద్ద సంఖ్యలో వైయస్సార్ సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# ఆదిత్య కళాశాలలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

- విద్యార్థులు దేశభక్తి,సామాజిక స్పృహని పెంపొందించుకోవాలి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శనివారం అత్యంత వైభవంగా ,ఉత్సాహంగా జరుపుకున్నారు .ఈ వేడుకల్లో యాజమాన్యం ,డైరెక్టర్,ప్రిన్సిపాల్,డీన్‌లు,విభాగాధిపతులు ,అధ్యాపక బృందం, పరిపాలనా సిబ్బంది మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విశిష్ట నాయకత్వం మరియు మార్గదర్శకత్వంలో ఈ వేడుకలు జరిగాయి.కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ ఆర్.రామ మోహన్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎం.నాగమల్లా రెడ్డి,డైరెక్టర్ ఎస్.రామలింగా రెడ్డి, మరియు ప్రిన్సిపాల్ డా.రాయుడు పెయ్యాల హాజరుకాగా జాతీయ జెండా ఆవిష్కరణతో కార్యక్రమం లాంఛనంగా ప్రారంభమైంది.అనంతరం జాతీయ గీతాలాపనతో ప్రాంగణం దేశభక్తి,జాతీయ గర్వంతో నిండిపోయింది .ప్రముఖులు, అధ్యాపకులు,సిబ్బంది మరియు విద్యార్థులు,తమ త్యాగాలతో మరియు అంకితభావంతో భారతదేశ స్వాతంత్ర్యానికి మార్గం సుగమం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు మరియు జాతీయ నాయకులకు హృదయపూర్వక నివాళులర్పించారు.సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రముఖులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.స్వేచ్ఛ బాధ్యతతో వస్తుందని విద్యార్థులకు గుర్తుచేశారు .నాణ్యమైన విద్య,ఆవిష్కరణ ,క్రమశిక్షణ,నైతిక విలువలు మరియు సాంకేతిక నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి దోహదపడాలని వారు యువతరాన్ని ప్రోత్సహించారు. బలమైన,స్వయం సమృద్ధిగల,సమ్మిళిత మరియు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకతను వారు నొక్కిచెప్పారు.ఈ వేడుకలలో దేశభక్తి గీతాలు,సాంస్కృతిక ప్రదర్శనలు మరియు




విద్యార్థుల కార్యకలాపాలు కూడా చోటుచేసుకున్నాయి.ఇవి కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని మరియు ఉల్లాసాన్ని జోడించాయి.ఈ ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను చాటుతూనే,జాతీయ ఐక్యత, సామరస్యం మరియు మాతృభూమిపై ప్రేమ వంటి స్ఫూర్తిదాయక సందేశాలను అందించాయి. వేడుకలను విజయవంతంగా నిర్వహించిన అధ్యాపక, సిబ్బంది మరియు విద్యార్థుల కృషిని యాజమాన్యం అభినందించింది .అలాగే ఐక్యత,సమగ్రత,సామాజిక బాధ్యత మరియు జాతీయ సేవ వంటి విలువలను పాటించాలని ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించింది.ఈ కార్యక్రమం ధన్యవాద సమర్పణతో ముగిసింది, అనంతరం మిఠాయిల పంపిణీ జరిగింది.దేశ ప్రగతి,అభివృద్ధికి దోహదపడాలనే సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ ,క్యాంపస్ అంతా దేశభక్తి స్ఫూర్తితో నిండిపోయింది.మన దేశం పట్ల గర్వం – మన భవిష్యత్తు పట్ల అంకితభావం అనే స్ఫూర్తిదాయక సందేశంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా ముగిశాయి.

# బ్రిలియంట్ హైస్కూల్ విద్యార్థులలో ఉప్పొంగిన దేశభక్తి

- నీరుగట్టువారిపల్లి పురవీధుల్లో జాతీయ జెండాలతో ర్యాలీ
- విద్యార్థులతో కలసి కరస్పాండెంట్ ఎం.సహదేవరెడ్డి సందడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని నీరుగట్టువారిపల్లె నందు గల బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు దేశభక్తిని చాటుకున్నారు.శనివారం పాఠశాల కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డి,ప్రధానోపాధ్యాయులుమొరుంపల్లి రజినీల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి.ఇందులో భాగంగా నీరుగట్టువారిపల్లి పురవీధుల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు త్రివర్ణ పతాకాలు చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు.స్వాతంత్ర సమరయోధులు,జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు అలరించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ సహదేవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ప్రతి ఒక్కరు దేశభక్తి,సామాజిక స్పృహను పెంపొందించుకోవాలన్నారు.అందరూ స్నేహభావంతో మెలిగి ఐకమత్యాన్ని చాటాలన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశ సమగ్రతను కాపాడాలని సూచించారు.భారతదేశ చరిత్ర దాని ప్రాముఖ్యత గురించి చక్కగా వివరించారు.తమ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధనతోపాటు జాతీయ పండుగలు,సాధారణ పండగల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# భారతదేశ స్వాతంత్ర్య సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అద్వితీయం

- ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ప్రశంసలు
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను పణంగా పెట్టి భారతదేశ స్వాతంత్ర్య సముపార్జన కోసం పాటుపడ్డారని,వారి స్ఫూర్తితో మనమంతా దేశ సమగ్రతను కాపాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మదనపల్లె పట్టణం,దొంతివీధి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్.రెడ్డీ సాహెబ్ ఆద్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు .ఇందులో భాగంగా జాతీయ జెండా ఎగురవేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ప్రజలందరికీ, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.మహాత్మా గాంధీ అహింస పద్ధతి ఎన్నుకుని నాటి బ్రిటిష్ పాలకులపై పోరాటం సాగించారని,ఆయన స్ఫూర్తితో ఎందరో పోరాటంలో భాగస్వాములై స్వాతంత్ర్యం సిద్ధించడానికి కారణమయ్యార న్నారు.ఈ 80 సంవత్సరాల పాలనలో దేశం గొప్పగా నిర్మితం అయిందన్నారు.బిజెపి పాలనలో సమాజంలో చీలికలు,బీజేపీ అవలంబించే సిద్ధాంతాలు,మతపరమైన విధానాలు సమాజంలో వర్గాల మధ్య విభేదాలను పెంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ సంస్థల స్వయంప్రతిపత్తిని దెబ్బ తీయడం, నిరుద్యోగం పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.ఇటీవల ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళనలతో



ప్రధానమంత్రి,హోం మంత్రి దిగి రావడం జరిగిందన్నారు .దేశ ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ,మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లె టౌన్ మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ పీర్,రూరల్ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అలీ,జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి ముబారక్ ఖన్,ఇర్ఫాన్,జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాదర్ బాషా,అప్సర్ షరీఫ్,రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్,సీనియర్ నాయకులు బండపల్లి ఈశ్వరయ్య,డాక్టర్ వర్ధన్ చౌదరి,మహమ్మద్ రఫీ,నాగరాజు ,ఖాసీం వలి,అల్లాబక్షు,రాజశేఖర్ నాయక్,రవీంద్ర ,మస్తాన్, చాంద్ బాచా,ద్వార కానాథ్ రెడ్డి,శ్రీనివాసులు ,షాజహాన్ (రాజా),షరీఫ్ పట్టణ ప్రజలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెనగలూరు టిడిపి కార్యాలయం లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పెనగలూరు ప్రజా సీమ :**

పెనగలూరు మండల టీడీపీ కార్యాలయంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల టీడీపీ అధ్యక్షులు ఎంజర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంజర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ, ఎందరో త్యాగమూర్తుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ా.రామయ్య, ఎ. శ్రీరాములు,తాటిపోయిన ధన, కోలా మురళి, శ్రీరామ్,సింగారెడ్డిపల్లి పాల ప్రసాద్, ఉమా శంకర్, గంగాధర్, కొరముట్ల వెంకటసుబ్బయ్య, నన్నూరి శివ,సూరి, గోపిరెడ్డి, సొల్లు నరసింహులు,తదితరులతో పాటు టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగఫలం స్వాతంత్ర దినోత్సవం: కే భారతి..






**రాజంపేట (ప్రజా సీమ):**

మహనీయుల త్యాగఫలం స్వాతంత్ర దినోత్సవం అని ప్రధానోపాధ్యాయు రాలు కె.భారతి అన్నారు.రాజంపేట మండలం కొత్త బోయిన పల్లి పి.యం.శ్రీ.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. త్రివర్ణ పతాకం ఎగురవేసి వందనం చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతం త్ర్యం వచ్చిందనీ, వందలాది సంవత్సరాల విదేశీ పాలన అంతమయిందన్నారు. మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి ఎంతో మంది వీరుల త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛ దక్కింద న్నారు. ముఖ్య అతిథులుగా గొట్టి ముక్కల పెంచల రావు, పోలిచర్ల గోపాలరావు పాల్గొని విద్యార్థులకు దేశభక్తి గురించి వివరించారు. దాతలు గొట్టిముక్కల వెంకటసుబ్బయ్య, గొట్టిముక్కల పెంచల రావు,బోడిచర్ల వెంకట నరసయ్య, పోట్లా చిన్న శంకరయ్య, గొట్టి ముక్కల పెంచల నరసింహారావు, బోడగల సాయి,దార్ల నాగ బ్రహ్మాచారి పదవ తరగతిలో ప్రతిభ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి ప్రధానం చేశారు. చిన్నా రులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలతో నూతన ఉత్సాహం నింపారు. క్రీడల్లో విజయం సాధించిన చిన్నారులకు, చిత్రలేఖనంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి బహుమతి ప్రధానం గావించారు. దేశభక్తిని వివరిస్తూ చిన్నారుల ప్రసంగాలు విశేషంగా ఆకట్టు కున్నాయి. ఇంకా ఈ సమావేశంలో మొలక ఓబులేసు ,శేషగిరి, రాజయ్య, పారా శ్రీరాములు, శివ ప్రసాద్ గౌడ్, ఎస్.ప్రభాకర్రావు, విజయ భాస్కర్, అనిల్, మజ్జారి చెన్న కేశవులు, సువర్ణ సుందరి, అమరావతి, మధు వాణి, ప్రణవి, దార్ల శ్రీనివాసులు ఆచారి, మేడా సాయినాథ్, ప్రశాంత్,సి.ఆర్.పి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్.సేతుకి సముచిత స్థానం కల్పించిన బిజెపి అధిష్టానం

- కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో ఘనసన్మానం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక సభ్యులుగా అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన విజయభారతి విద్యాసంస్థ అధినేత డాక్టర్ ఎన్.సేతు నియమితులయ్యారు.ఈ నేపథ్యంలో శనివారం కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన తనయుడు పసుపులేటి శశికుమార్ (ఛార్టెడ్ అకౌంటెంట్) ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో ఎన్.సేతుకి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ విజయభారతి విద్యాసంస్థ ద్వారా క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఎంతోమంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని,అదేవిధంగా పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించి విద్య ప్రదాతగా నిలిచారని కొనియాడారు.అదేవిధంగా భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఆయన దిగ్విజయం చేస్తున్నారని ప్రశంసించారు.నిస్వార్థమైన ప్రజాసేవకు సరైన నిర్వచనం చెబుతున్న డాక్టర్ ఎన్.సేతు భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.పసుపులేటి చలపతితోపాటు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,బీవైఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పునీత్ కుమార్,బిజెపి నాయకులు పూల నాగరాజు,సాయిశేఖర్ రెడ్డి,మాజీ వార్డు మెంబర్ నాగరాజు తదితరులు సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.



# ఆర్ ఆర్ బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పిఠాపురం: (ప్రజా సీమ )**




పట్టణంలోని లోని ఆర్ ఆర్ బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ డి.ఆర్.కె. రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా విచ్చేశారు. ఇదే కళాశాలలో పూర్వ విద్యార్థిగా విద్యాభ్యాసం చేసిన ఆయన, తన విద్యార్థి దశను స్మరించుకుంటూ ప్రస్తుత విద్యార్థులకుస్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు.ఈ కళాశాల నా విద్యా జీవితానికి పునాది వేసిన పవిత్రమైన ప్రదేశం. ఇక్కడి నుంచి నేర్చుకున్న విలువలు, క్రమశిక్షణ, గురువుల ఆశీస్సులు నా జీవిత ప్రయాణంలో ఎంతో తోడ్పడ్డాయి. నేటి విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి చదివి దేశానికి గర్వకారణంగా నిలవాలి" అని డాక్టర్ ఉమర్ అలీషా విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.ద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు 13 రకాల పోటీలు నిర్వహించి 92 బహుమతులను అందజేశారు. అలాగే మెరిటోరియస్ విద్యార్థులకు ప్రత్యేకంగా రూ. 15000/- నగదు బహుమతులను అందించి ప్రోత్సహించారు.

# దేశ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి

## - స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ పిలుపు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజలు,యువత దేశాభివృద్ధికి పునరంకితం కావాలని స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అన్నమయ్య జిల్లా డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే బాషా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.మదనపల్లె పట్టణం స్థానిక బెంగళూరు బస్టాండ్ ఇందిరమ్మ విగ్రహం వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి,పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బి.సోమశేఖర్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు కొండుపల్లి ఆనంద్ తదితరులు హాజరయ్యారు.ఇందులో భాగంగా ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఎగుర వేసి,వందనం గావించారు.అలాగే ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గాజుల భాస్కర్ మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగంచేసి స్వాతంత్రాన్ని సాధించడం జరిగిందని గుర్తుచేశారు.స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో అహింస వాదంతో ప్రజలంతా ఐకమత్యంతో,భరతమాత అభివృద్ధికి పునరంకితంకావాలని ఆకాంక్షించారు.ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ ఎస్.కె బాషా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ముఖ్యంగా దేశంలోని నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి,యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం,వారి ఆకాంక్షలను నెరవేర్చడం, ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని గుర్తుచేశారు.ప్రజల సంక్షేమం,సామాజిక న్యాయం,సమాన అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ సమీర్,ఐఎన్ టియుసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మస్తాన్ రెడ్డి, మహిళా నాయకురాలు మల్లికా,నాయకులు సయ్యద్ బాషా,ఎస్ఎంకె హర్షద్,చెన్నకేశవ,హిదాయతుల్లాలు పాల్గొన్నారు.





# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - టిడిపి కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

**వేంపల్లె ప్రజాసీమ:**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శనివారం టిడిపి కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవవందనం సమర్పించారు. అనంతరం స్వాతంత్ర్య ఉద్యమంలో మహానీయుల సేవలు, ప్రాణ త్యాగాలను స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకుని దేశం పట్ల, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ వేడుకల్లో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరబద్ర, మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేమకుమార్, క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్, నాయకులు బుజ్జి, మోహన్ రెడ్డి, తిప్పారెడ్డి, శివకృష్ణారెడ్డి, మడకశ్రీను, పీరా, షరీఫ్, వేమనారాయణ, ఇలియాస్, మదార్ తదితరులు పాల్గొన్నారు.



# దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించు కోవాలి

## - ఎంఇఓ వెంకట్రామిరెడ్డి

## - శ్రీచైతన్యలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వేంపల్లె ప్రజాసీమ:**

ప్రతి విధ్యార్థి విద్యతో పాటు దేశభక్తిని, నైతిక విలువలను పెంపొందించు కోవాలని ఎంఇఓ వెంకట్రామిరెడ్డి కోరారు. శనివారం శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఇఓ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ క్రమశిక్షణ, ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లి సమాజంలో ఆదర్శంగా నిలవాలని కోరారు. అలాగే కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ దేశం, సమాజం పట్ల బాధ్యతలు, పెద్దల పట్ల గౌరవం వంటి విలువలు అలవర్చు కోవాలన్నారు. ఓం శాంతి నిర్వాహకులు త్రివేణి, సౌమ్య లు ఆధ్యాత్మిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, సమాజ సేవలపై ప్రాముఖ్య సందేశాలు అందించారు. విధ్యార్థుల నృత్య ప్రదర్శనలు, ప్రసంగాలు, వివిధ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జెండా పండుగలో ఉద్యోగులకు గౌరవం..





## పుల్లంపేటలో కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టిన: ఎంపీడీవో జయశ్రీ

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**

దేశ స్వాతంత్ర్యానికి ప్రతీకగా నిలిచే జాతీయ పతాకాన్ని ఎగురవేయడమే కాకుండా.. ప్రజాసేవలో నిత్యం భాగస్వాములవుతున్న ఉద్యోగుల సేవలను గుర్తించి గౌరవించడం ద్వారా పుల్లంపేట మండల అధికారులు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన వేడుకలు దేశభక్తి, ఉద్యోగుల సేవలకు గుర్తింపు, అభినందనలతో సందడిగా సాగాయి. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు ముద్దా బాబు రెడ్డి చేత ఎంపీడీవో జయశ్రీ తాసిల్దార్ మురళీకృష్ణ జాతీయ పథకాన్ని ఎగర వేయించారు. అధికారులు, ఉద్యోగులు జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. ఎన్నో కష్టాలు, త్యాగాలు, పోరాటాల అనంతరం దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాల ఫలితంగానే నేడు ప్రతి భారతీయుడు స్వేచ్ఛగా జీవిస్తూ స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నాడని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం విలువను భావితరాలకు తెలియజేయడంతో పాటు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

స్వాతంత్ర్య వేడుకలకు భాగంగా కొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిన ఎంపీడీవో జయశ్రీ సాధారణంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే పుల్లంపేటలో ఈ ఏడాది నిర్వహించిన వేడుకలకు ఎంపీడీవో జయశ్రీ మరో ప్రత్యేకతను జోడించారు. మండల పరిపాలనలో నిత్యం ప్రజలకు సేవలందిస్తున్న ఉద్యోగుల కృషిని గుర్తించి మెమొంటోలు, ప్రశంసా పత్రాలతో సత్కరించడం ద్వారా 'ప్రజాసేవకు గౌరవం' అనే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.మండల పరిషత్, గ్రామ సచివాలయాలు, వివిధ శాఖల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా సేవలు క్షేత్రస్థాయికి చేరేలా కృషి చేస్తున్నారని ఎంపీడీవో జయశ్రీ పేర్కొన్నారు. వారి కృషి వెనుక ఉండే శ్రమను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

"ప్రతి ఉద్యోగి సహకారమే పుల్లంపేట విజయానికి బలం"పుల్లంపేట మండలానికి తాను వచ్చినప్పటి నుంచి వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు అందించిన సహకారం ఎంతో విలువైనదని జయశ్రీ అన్నారు. సమష్టి కృషి, పరస్పర సహకారంతోనే పుల్లంపేట మండలం జిల్లాలో మంచి స్థానం సాధించగలుగుతోందని తెలిపారు. ఉద్యోగుల పనితీరును కేవలం విధుల్లో భాగంగానే కాకుండా వారి సేవాభావానికి గుర్తింపుగా అభినందించడం అవసరమని ఆమె పేర్కొన్నారు. ఉద్యోగుల్లో మరింత బాధ్యత, ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెంచేందుకు ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు దోహదప డతాయని అన్నారు. ఇకపై కూడా వివిధ స్థాయిల్లో సేవలందిస్తున్న ఉద్యోగులను గుర్తించి తగిన విధంగా గౌరవించే సంప్రదాయాన్ని కొనసాగించాలని ఆమె సూచించారు ."ఇలాంటి గౌరవం మాకు మరింత బాధ్యతను పెంచింది"తమ సేవలను గుర్తించి మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. వివిధ స్థాయిల్లో విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమ సేవలను ప్రత్యేకంగా గుర్తించి ఈ విధంగా సత్కరించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.అధికారుల నుంచి లభించిన ఈ గుర్తింపు తమలో మరింత ఉత్సాహాన్ని నింపడమే కాకుండా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే బాధ్యతను పెంచిందని పలువురు ఉద్యోగులు పేర్కొన్నారు. ఉద్యోగుల కృషిని గుర్తించి ప్రోత్సహించిన ఎంపీడీవో జయశ్రీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.మండల అధ్యక్షుడు ముద్దా బాబుల్ రెడ్డికి ప్రత్యేక గౌరవంకార్యక్రమంలో మరో ప్రత్యేక ఘట్టంగా మండల అధ్యక్షుడు ముద్దా బాబుల్ రెడ్డిని ఎంపీడీవో జయశ్రీ ప్రత్యేకంగా సత్కరించారు. ఆయన పదవీకాలంలో మండల అభివృద్ధి కార్యక్రమాలకు అందించిన సహకారాన్ని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేసిన తీరును అభినందిస్తూ మెమొంటో అందజేశారు.ప్రజాప్రతినిధి, అధికారులు, ఉద్యోగుల మధ్య సమన్వయం ఉంటేనే మండల అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పలువురు అధికారులు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉద్యోగుల సేవలను గుర్తించడం, ప్రజాప్రతినిధిని సత్కరించడం ద్వారా పుల్లంపేటలో నిర్వహించిన వేడుకలు సాధారణ కార్యక్రమాలకు భిన్నంగా నిలిచాయని పలువురు ప్రశంసించారు. దేశం కోసం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూనే. . నేటి సమాజానికి సేవ చేస్తున్న ఉద్యోగుల కృషిని గుర్తించడం ద్వారా పుల్లంపేట స్వాతంత్ర్య వేడుకలు సేవా స్ఫూర్తికి అద్దం పట్టాయి.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్సిటీలో అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - హాజరైన ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి

**మదనపల్లె (ప్రజా సీమ)**

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి హాజరై పతాక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన తరం విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, సమాచార వినియోగం,కొత్త ఆలోచనల్లో ముందంజలో ఉన్నందున అధ్యాపకులు కూడా విద్యార్థుల నుంచి నేర్చుకుంటూ నిరంతరం అప్‌డేట్,అప్‌స్కిల్,రీస్కిల్ చేసుకోవాలని సూచించారు.విద్యార్థులను కేవలం డిగ్రీ పొందే స్థాయిలో కాకుండా ఉద్యోగాలు,పరిశోధన,ఆవిష్కరణలు,నాయకత్వ బాధ్యతలకు సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకుండా వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ స్కాలర్‌షిప్‌లను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని,ఎన్‌సీసీ,ఎన్ఎస్‌ఎస్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచాలన్నారు.దేశానికి రాజకీయ స్వాతంత్రం లభించినట్లే సాంకేతిక, పారిశ్రామిక, రక్షణ, సెమీకండక్టర్ తయారీ,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఇతరులపై ఆధారపడకుండా తన అవసరాలను తానే తీర్చుకునే సామర్థ్యం సాధించడం నిజమైన ఆత్మనిర్భర భారత్‌కు కీలకమని తెలిపారు .ఎల క్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్లు,కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో విశ్వ విద్యాలయాలు పరిశోధన ,ఆవిష్కరణలు ,పరిశ్రమల భాగస్వామ్యాలు,సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.అధ్యాపకులు,పరిశోధకులు కొత్త సాంకేతికతలకు అనుగుణంగా సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్,ఆధునిక ప్రయోగశాలలు,కొత్త కోర్సులు,పరిశోధనా అవకాశాలను అభివృద్ధి చేయాలని సూచించారు.ఉద్యోగం పొందడం మాత్రమే కాకుండా ఉద్యోగంలో కొనసాగేందుకు నిరంతర నైపుణ్యాభివృద్ధి అవసరమని పేర్కొంటూ,విద్యాసంస్థలు జీవితా ంతం అభ్యాసం,అప్‌స్కిల్లింగ్, రీస్కిల్లింగ్‌కు కేంద్రా లుగా మారాలన్నారు.విశ్వవిద్యాలయం,యాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రుల ు,పరిశ్రమలు,సమాజం సమిష్టిగా పనిచేసి కొత్త జ్ఞానం,సాంకేతికతలను సృష్టిస్తూ భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత,సంస్థాగత అభివృద్ధితోపాటు దేశ నిర్మాణంలో తమవంతు బాధ్యతను నిర్వర్తించి,జ్ఞానం,నైపుణ్యం,సాంకేతికతతో భారతదేశాన్ని మరింత బలోపేతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రో ఛాన్సల్లర్ ఎన్ ద్వారకానాథ్,వైస్ ఛాన్సల్లర్ డాక్టర్ సి.యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,ఫిసికల్ డైరెక్టర్ దామోదరన్,అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు,ఎన్‌సీసీ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




# ఎంపిడిఓ కార్యాలయం వద్ద జెండా ఎగరవేసిన జడ్పీటీసీ,ఎంపీపీ

**వేముల,(ప్రజా సీమ)**

వేముల మండలం లోని స్థానిక వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం ఉదయం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు.వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ శారదమ్మ మరియు అధికారులు ఏర్పాటు చేసినటువంటి జెండాను వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ప్రజా ప్రతినిధులు ,అధికారులతో కలిసి జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన అసువులు బాసిన వీరులు గుర్తు చేసుకుంటూ, ఈ రోజు మనం స్వేచ్ఛగా ఉన్నాము అంటే అధి ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే అన్నారు.మన దేశ స్వాతంత్ర్యం కోసం అనేకమంది తమ జీవితాలను అంకితం చేశారు అని వారి ఆశయాలు అనుగుణంగా ప్రతి ఒక్కరు కూడా మన స్ఫూర్తితో ముందుకు నడవాలని వారు తెలియజేశారు,అలాగే అన్ని ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల్లో జెండా ను ఆయా అధికారులు ఎగురవేశారు.అన్ని సచివాలయల్లో,ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండా ఎగురవేశారు,అలాగే వేముల మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయలవద్ద ఆయా అధికారులు జెండాను ఎగురవేశారు,వేముల ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ అధికారులకు ప్రజా ప్రతినిధులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి నాగ మల్లారెడ్డి, ఎంపీటీసీ లు మరక మల్ రెడ్డి రామచంద్ర రెడ్డి, బాబ్జాన్,,కో ఆప్షన్ మండి మా పీ రా,భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు చల్లా సునీల్ కుమార్,సర్పంచ్ నగప్ప, రమణ ల,




డిప్యూటీ ఎంపీడీవో రంగయ్య, ఉపాధి సిబ్బంది అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు అవుదాం

- కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

క్రమశిక్షణ కలిగి సమిష్టిగా కృషి చేసి, దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు అవుదామని స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందుకో మహనీయుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం లభించిందని, ఐకమత్యంతో దేశ ప్రగతికి పాటు పడాలని ఉద్భోదించారు. పిల్లలందరూ దేశభక్తిని కలిగి, బాగా చదువుకుని గొప్ప పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. కవి ఆధ్యాత్మిక కేంద్రం చిన్నారులు వివిధ అంశాల్లో సాధించిన అద్భుత ప్రతిభను ప్రదర్శించి అలరించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శనలు, దేశభక్తిని ఉద్భోదించే సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కవి



ఆధ్యాత్మిక కేంద్రం నిర్వాహకుడు కెవి ప్రసాద్ రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి

- వికాస్ పాఠశాల కరస్పాండెంట్ నజీర్ బాషా

**వేంపల్లె ప్రజాసీమ:**

మహనీయుల ప్రాణత్యాగాల ద్వారా సాధించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్థానిక వికాస్ పాఠశాల కరస్పాండెంట్ నజీర్ బాషా కోరారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి పౌరుడు బాధ్యతయుతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. స్వాతంత్ర్యాన్ని ఒక హక్కు మాత్రమే కాకుండా దేశాభివృద్ధికి అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ధరించిన వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు ఆకర్షణగా నిలిచాయి. అలాగే ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రఫీయా, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కలకడ మండల తహసీల్దార్ కార్యాలయానికి రూ.50 వేల విలువైన సీసీ కెమెరాలను అందజేత

**కలకడ ప్రజాసీమ:**

ప్రజా భద్రత, కార్యాలయ పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని గుర్తించిన కలకడకు చెందిన సామాజికవేత్త లయన్స్ డిసి మెంబర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో కలకడ మండల తహసీల్దార్ కార్యాలయానికి రూ. 50 వేల విలువైన ఐదు సీసీ కెమెరాలను అందజేశారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ సీసీ కెమెరాలను కలకడ మండల తహసీల్దార్ మహేశ్వరి భాయ్‌కి లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు వైవి రమణ చేతుల మీదగా అందజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలు వివిధ ప్రభుత్వ సేవల కోసం నిత్యం పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. కార్యాలయ పరిసరాల్లో భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు, కార్యాలయంలో జరిగే కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ప్రజల భద్రత, ప్రభుత్వ కార్యాలయ పర్యవేక్షణకు తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఈ సీసీ కెమెరాలను సమకూర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మహేశ్వరి భాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయానికి సీసీ కెమెరాలను అందించడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రజా అవసరాలను గుర్తించి సహకరిస్తున్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యాలయ భద్రతకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన సహకారం



అందించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు వినీత్, కలకడ లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు వై.వి. రమణ, లయన్స్ క్లబ్ సభ్యులు బరకం శ్రీనివాసులు రెడ్డి, కాంతారావు, శ్రీనివాసులు రెడ్డి, గంగాధర్, హరినాథ నాయుడు, ఉపాధ్యాయులు రెడ్డి శేఖర్, బీసీ నాయకులు భరత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా అవసరాలకు సేవా సంస్థల సహకారంకలకడ మండలంలో ప్రజలకు ఉపయోగపడే సామాజిక కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ సభ్యులు ముందుకు రావడం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల భద్రత, పారదర్శకత, ప్రజలకు మెరుగైన సేవలు అందించే వాతావరణం కల్పించడంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి

- శ్లోక పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలు

**వేంపల్లె ప్రజాసీమ:**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివి అని మాజీ రాజ్యసభ సభ్యుడు డా.తులసిరెడ్డి, టిడిపి నేత రామమునిరెడ్డి వెల్లడించారు. శనివారం స్థానిక శ్లోక పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఎందరో మహానుభావుల త్యాగల ఫలమే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని విద్యార్థులకు తెలియజేశారు. వీరి సేవలు, త్యాగాలు విద్యార్థులకు ఆదర్శమన్నారు. దేశం పట్ల బాధ్యత, రాజ్యాంగం, చట్టాల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతాయుతమైన ప్రవర్తన కలిగి ఉండడమే నిజమైన దేశభక్తి అని తెలిపారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు తిలకించారు. అలాగే చదువు, క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ వేడుక కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఒలంపియాడ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కలకడ శ్రీవిద్యారణ్య గురుకులంలో ఘనంగా పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కలకడ ప్రజాసీమ:**

కలకడ మండలం కె.బాటవారిపల్లిలోని శ్రీవిద్యారణ్య గురుకులం పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ శ్రీ వీరమ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు కలకడ మండల తహసీల్దార్ శ్రీమతి మహేశ్వరి భాయి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి విలువైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మహేశ్వరి భాయి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన న్యాయవాది శ్రీ మదన్ మోహన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను నిర్దేశించుకొని ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి, దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన పరేడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రమశిక్షణతో పరేడ్ నిర్వహించిన విద్యార్థులు ముఖ్య అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేశభక్తి గీతాలకు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పిరమిడ్స్ కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించిన ముఖ్య అతిథులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మొక్కలను అందజేశారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు, మొక్కల పెంపకం ప్రాధాన్యతను తెలియజేసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో దేశభక్తి, విద్య, క్రమశిక్షణ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సందేశాలతో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పూర్వీకులు ఇచ్చిన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవాలి

- ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేసి సంపాదించి మనకు ఇచ్చిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించి, మరిన్ని మెరుగులు దిద్ది భావితరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తరానికి మనపై ఉందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. శనివారం 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటారు. అనేక మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా 80 ఏళ్ల కింద 1947, ఆగస్టు 15న బ్రీటీష్ బానిసత్వం నుంచి భారతీయులకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారు నేర్చుకున్న సుగుణాలే రేపటి ఆదర్శ కిరణాలని, విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందించి, మనమంతా భారతీయులం అన్న భావన రావాలని తులసిరెడ్డి విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, రామకృష్ణ, వెంకటేష్, రామాంజనేయ రెడ్డి, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గొల్లప్రోలులో మిన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు:

## ఎంపీడీవో కార్యాలయం, జెడ్పీ బాలికల పాఠశాలలో, మునిసిపల్ కార్యాలయం లో ఘనంగా వేడుకలు

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

దేశవ్యాప్తంగా సాగుతున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గొల్లప్రోలు లో శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు జాతీయ పతాకాలతో ముస్తాబయ్యాయి. స్థానిక ఎంపీడీవో కార్యాలయం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వేడుకలు స్థానికులను, విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**ఎంపీడీవో కార్యాలయంలో మువ్వన్నెల రెపరెపలు**

గొల్లప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సైలెంట్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి, జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "మనం నేడు అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా వాయువులు ఎందరో మహానుభావుల త్యాగాల ఫలం. దేశ విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. వారి ఆశయాలను, ఆదర్శాలను నేటి యువత, రాబోయే తరాలు బాధ్యతగా స్వీకరించి దేశ ప్రగతికి పునరంకితం కావాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం కార్యాలయానికి వచ్చిన చిన్నారులకు, సిబ్బందికి ఆయన చేతుల మీదుగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

**జెడ్పీ బాలికల పాఠశాలలో దేశభక్తి చాటిన విద్యార్థినులు**

మరోవైపు, గొల్లప్రోలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు , స్థానిక బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థినులు క్రమశిక్షణతో జెండా వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధులు, వీర జవాన్ల త్యాగాలను ఉపాధ్యాయులు, నాయకులు కొనియాడారు. అనంతరం విద్యార్థినులకు దేశభక్తి గీతాల ఆలాపన, వక్తృత్వ, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలి: బీజేపీ నాయకులు చిట్టా మధు

ఈ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు చిట్టా మధు మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరంలో మహిళల పాత్ర కూడా ఎంతో కీలకమైందని గుర్తుచేశారు. నేటి సమాజంలో బాలికలు, మహిళలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, ఉన్నత విద్యావంతులై ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందడుగు వేసినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయుల అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ అట్టహాసపు వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థినుల తల్లిదండ్రులు, స్థానిక బీజేపీ నాయకులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గొల్లప్రోలు మున్సిపాలిటీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుగొల్లప్రోలు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లప్రోలు పురపాలక సంఘం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి వి. చంద్ర మౌలేశ్వరి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించి జెండా వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుని, దేశం కోసం వారు చేసిన సేవలను కొనియాడారు.ఋన్సిపల్ కమిషనర్ దివిజ సంపతి మాట్లాడుతూ .. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, దేశాభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటుకోవాలని, జాతీయ జెండా గౌరవాన్ని కాపాడాలని ఆమె సూచించారు. ప్రత్యేక అధికారి వి. చంద్ర మౌలేశ్వరి మాట్లాడుతూ .. జాతీయ సమైక్యత, ఐక్యతా భావాన్ని మరింత బలోపేతం చేయడమే "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. జాతీయ జెండా ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకుని, దానికి తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు

# పుల్లంపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జెండా ఆవిష్కరణ

**పుల్లంపేట,(ప్రజా సీమ)**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పుల్లంపేట జనసేన పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయవాదులు ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు వర్ధనగారి ప్రసాద్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.పోతప్పి చిన్నయ్య, పసుపులేటి సుబ్బయ్య, మల్లెపల్లి రమణలు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమాజంలో ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



ప్రజాసీమ

# మదనపల్లెలో ఘనంగా పంద్రాగష్ట్ పరేడ్ వేడుకలు

**- హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**- అపూర్వ స్వాగతం పలికిన టిడిపి యువనేత నాగూర్ వలి**

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని పెరేడ్ మైదానంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి.ఈ వేడుకలకు రాష్ట్ర రోడ్డు రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా మంత్రికి ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ యువనేత నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) శాలువాతో ఘనంగా సన్మానించి అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏర్పాటైన తర్వాత మదనపల్లిలో తొలిసారిగా నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయన్నారు.ఈ వేడుకలకు ప్రజా నాయకుడు మంత్రి మండిపల్లి హాజరు కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.రోడ్డు రవాణా శాఖ మంత్రి ఎంతో సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నారని,స్త్రీశక్తి పథకం దిగ్విజయంగా ఏడాది పూర్తి చేసుకోవడం చారిత్రాత్మక ఘట్టమన్నారు.ప్రజా సంక్షేమం,సమస్యల పరిష్కారానికి మంత్రి మండిపల్లి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.ఆయన సారథ్యంలో అన్నమయ్య జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం మంత్రితో కలిసి నాగూర్ వలి,మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరామ్ రాయల్,యువనాయకుడు ప్రవీణ్ రాయల్ పెరేడ్ వేడుకలలో పాల్గొన్నారు.



# ఆర్ ఆర్ బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పిఠాపురం: (ప్రజా సీమ )

పట్టణంలోని లోని ఆర్ ఆర్ బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ డి.ఆర్.కె. రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా విచ్చేశారు. ఇదే కళాశాలలో పూర్వ విద్యార్థిగా విద్యాభ్యాసం చేసిన ఆయన, తన విద్యార్థి దశను స్మరించుకుంటూ ప్రస్తుత విద్యార్థులకుస్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు.ఈ కళాశాల నా విద్యా జీవితానికి పునాది వేసిన పవిత్రమైన ప్రదేశం. ఇక్కడి నుంచి నేర్చుకున్న విలువలు, క్రమశిక్షణ, గురువుల ఆశీస్సులు నా జీవిత ప్రయాణంలో ఎంతో తోడ్పడ్డాయి. నేటి విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి చదివి దేశానికి గర్వకారణంగా నిలవాలి" అని డాక్టర్ ఉమర్ అలీషా విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు 13 రకాల పోటీలు నిర్వహించి 92 బహుమతులను అందజేశారు. అలాగే మెరిటోరియస్ విద్యార్థులకు ప్రత్యేకంగా రూ. 15000/- నగదు బహుమతులను అందించి ప్రోత్సహించారు.మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఎస్బీఐ మేనేజర్ శ్రీ గుమ్మడపు రంగారావు విద్యార్థులకు 4 జతల దుస్తులతో పాటు రూ. 3000/- నగదు బహుమతులను అందజేశారు .కళాశాల పూర్వ విద్యార్థి జ్ఞాపకార్థం శ్రీ విరియాల లక్ష్మీపతి , శ్రీ విరియాల రామచంద్రరావు విద్యార్థులకు నగదు బహుమతులు అందించి విద్యార్థులను ప్రోత్సహించారు.అలాగే తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ బోజ్జా సతీష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. డాక్టర్ ఉమర్ అలీషా సహోదరుడు శ్రీ అహ్మద్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల వివిధ పోటీలు, బహుమతి ప్రదాన కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.కార్యక్రమం ముగింపులో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ డి.ఆర్.కె. రెడ్డి ముఖ్య అతిథులు, ఇతర అతిథులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి సహకారంతోనే ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఇంత ఘనంగా విజయవంతమ య్యాయని పేర్కొన్నారు.దేశభక్తి, విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం, పూర్వ విద్యార్థుల ఆత్మీయత, గురువుల ఆశీస్సులతో సాగిన ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆర్ఆర్బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచాయని తెలిపారు.





# శ్రీ సాయి రాం స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరస్పాండెంట్ అనంతయ్య నాయుడు**

కడప ఆగస్టు 15 (ప్రజా సీమ):

చిన్నచౌకులోని శ్రీ సాయి రాం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం (15-ఆగస్టు-2026) 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం జాతీయ జెండాలు, దేశభక్తి గీతాలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. స్కూల్ ప్రిన్సిపాల్ చాముండేశ్వరి, కరస్పాండెంట్ అనంతయ్య నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపించారు. కరస్పాండెంట్ అనంతయ్య నాయుడు మాట్లాడుతూ, విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలు పెంపొందించడమే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించేందుకు పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని చెప్పారు. భవిష్యత్తులో దేశానికి సేవ చేసే ఉత్తమ పౌరులుగా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ చాముండేశ్వరి మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమైన రోజని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను విద్యార్థులు గుర్తుంచుకోవాలని, దేశంపై ప్రేమ, సమాజంపై బాధ్యతతో ముందుకు సాగుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ వంటి కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ ఐక్యత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించేలా సాగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.



# గొల్లప్రోలులో ఉత్తమ సేవలకు అవార్డులు.

కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి )

గొల్లప్రోలు, 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి సేవా అవార్డులు ప్రదానం చేశారు. రైతు సంక్షేమం, ఉద్యాన పంటల విస్తరణ, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ సందర్భంగా సత్కరించారు.

ఉద్యాన శాఖలో ఉత్తమ సేవలకు గుర్తింపురైతు సంక్షేమం, ఉద్యాన పంటల విస్తరణతో పాటు ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసినందుకు పిఠాపురం ఉద్యాన అధికారి వై. సోమ రాజ శేఖర్, దుర్గాడ గ్రామ ఉద్యాన సహాయకురాలు చీకట్ల మైత్రిలకు ఉత్తమ సేవా అవార్డులు లభించాయి. కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధీర ప్రసాద్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్, జిల్లా ఉద్యాన అధికారి టి.వి. సిరిల్ అవార్డులను అందజేశారు.వై. సోమ రాజ శేఖర్ ఆర్కిడ్స్ పాలీహౌస్ సాగు, వరి భూములను ఆయిల్‌పామ్ సాగులోకి మార్చడం, బొప్పాయి, హైబ్రిడ్ కూరగాయలు, డ్రాగన్‌ఫ్రూట్, మామిడి, జీడిమామిడి వంటి ఉద్యాన పంటల విస్తరణకు విశేష కృషి చేశారు. బిందు, తుంపర్ల సేద్యాన్ని ప్రోత్సహించడంతో పాటు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టారు. ఆధునిక సాగు పద్ధతులు, వాతావరణ అనుకూల సాగు, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించారు.దుర్గాడ గ్రామ ఉద్యాన సహాయకురాలు చీకట్ల మైత్రి రైతు సేవా కేంద్రం ద్వారా ఉద్యాన పంటల విస్తరణకు సేవలందించడంతో పాటు ఎరువుల పంపిణీ, ఈ-క్రాప్ నమోదు, రైతుల దరఖాస్తుల స్వీకరణ, ప్రభుత్వ పథకాల అమలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణలో సమర్థవంతంగా పనిచేశారు. రైతులకు ఉద్యాన శాఖ సేవలను సకాలంలో అందించడంలో ఉత్తమ పనితీరు కనబరిచారు.చేబ్రోలు పంచాయతీ కార్యదర్శికి అవార్డుగొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ అరిగే త్రినాథ్కు ఉత్తమ సేవలకు గుర్తింపుగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో సమర్థవంతమైన సేవలు అందించినందుకు ఆయనకు ఈ పురస్కారం లభించింది.డ్వ మా సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలుగొల్లప్రోలు మండలంలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో ఉత్తమ సేవలు అందించిన ఏపీవో .బెజవాడ సత్యనారాయణ, జూనియర్ ఇంజనీర్ డి. రాంజీ, టెక్నికల్ అసిస్టెంట్లు వి. వెంకటేష్, చ. ప్రవీణ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ కె. కనక రత్నం, దుర్గాడ ఫీల్డ్ అసిస్టెంట్ ఐ. వీరబాబు, చేబ్రోలు ఫీల్డ్ అసిస్టెంట్ ఆర్. నారాయణ మూర్తిలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డులు అందజేశారు.ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం, రైతులు, ప్రజలకు సకాలంలో సేవలు అందించడం, గ్రామీణాభివృద్ధికి కృషి చేయడం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డులు ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న అధికారులు, సిబ్బందిని పలువురు అభినందించారు.



# స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్‌రాజేష్ కు ఉత్తమ సేవా పురస్కారం

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పుల్లంపేటకు చెందిన స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ రాజేష్ కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది.తిరుపతి జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు చేతుల మీదుగా కానిస్టేబుల్ రాజేష్‌కు ఉత్కృష్ట సేవా పతకం అందజేసి అభినందించారు.స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, బాధ్యతాయుత సేవలను గుర్తించి ఈ పురస్కారం అందించినట్లు అధికారులు తెలిపారు. పురస్కారం అందుకున్న రాజేష్‌ను పోలీసు అధికారులు, సిబ్బంది, సహచరులు అభినందించారు.




# పీలేరు విద్యుత్ సేవలకు ప్రతిష్ఠాత్మక గుర్తింపు.

**'బెస్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్'గా వై. చంద్రశేఖర్ రెడ్డి**

**విద్యుత్ సరఫరా మెరుగుదల, అంతరాయాల నియంత్రణ, వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారంలో విశేష సేవలు**

పీలేరు ప్రజాసీమ:

పీలేరు ఆపరేషన్ డివిజన్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది.80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పీలేరు ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వై. చంద్రశేఖర్ రెడ్డికి ప్రతిష్ఠాత్మకమైన "బెస్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ -- ఐడీసీ మెరిట్ అవార్డు" లభించింది.మదనపల్లెలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రవాణా శాఖ, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఐఏఎస్ చేతుల మీదుగా వై. చంద్రశేఖర్ రెడ్డి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. పీలేరు ఆపరేషన్ పరిధిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం, విద్యుత్ అంతరాయా లను గణనీయంగా తగ్గించడం, వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించడం, సిబ్బందిని సమర్థవంతంగా సమన్వయం చేయడం, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడం వంటి అంశాల్లో ఆయన చూపుతున్న పనితీరు, అంకితభావం మరియు విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తూ, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్న చంద్రశేఖర్ రెడ్డికి లభించిన ఈ పురస్కారం ఆయన సేవలకు ప్రతిఫలంగా నిలిచింది.ఈ సందర్భంగా పీలేరు ఆపరేషన్ విభాగం అధికారులు, ఏఈలు, సిబ్బంది, విద్యుత్ శాఖ ఉద్యోగులు చంద్రశేఖర్ రెడ్డిని హృదయపూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం భరోసా : ఏ.ఎం.సి వైస్ చైర్మన్ చెంగలరాయుడు

రాజంపేట (ప్రజా సీమ):

భావి భారత పౌరులైన విద్యార్థుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం భరోసాగా నిలబడుతుందని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కర్ణాటకం చెంగల రాయుడు తెలిపారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల పరిధిలోని ఊటుకూరు గ్రామపంచాయతీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్రాజు ఆదేశానుసారం 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీస్సీ ఫలితాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో నిలిచిన విద్యార్థులకు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కర్ణాటకం చెంగలరాయుడు ఆధ్వర్యంలో ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిగా బాలిశెట్టి పురందేశ్వరి కి రూ 5 వేలు, షేక్ హనీఫా కు ద్వితీయ బహుమతిగా రూ 3 వేలు, జాజల శ్రీనిధికి తృతీయ బహుమతిగా రూ 2 వేలు నగదు బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటకం చెంగలరాయుడు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు వారి మీదనే ఆధారపడి ఉందని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఊటుకూరు జడ్పి ఉన్నత పాఠశాలలో విలువలతో కూడిన చదువుతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలతో బోధనలు ద్వారా విద్యార్థులను తీర్చిదిద్దుతారని అన్నారు. విద్యార్థులకు తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఊటుకూరు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి అత్యున్నతమైన పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అనంతరం చెంగల రాయుడు ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని, పాఠశాల కమిటీ చైర్మన్ అయ్యపురాజు చంద్ర, టిడిపి మండల ఉపాధ్యక్షులు మలిశెట్టి సుబ్బరాయుడు, ఊటుకూరు గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షులు ఉద్దండపు సుధాకర్, ఎన్నారై కారుమంచి శివయ్య, ఉపాధ్యాయినీ- ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గోవర్ధన్ బట్టార్ కి ఉత్తమ అర్చకుడి ప్రశంసా పత్రం

**- ప్రదానం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం కన్నుల పండుగలా జరిగాయి.ఇందులో భాగంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.పట్టణంలోని శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడిగా విధులు నిర్వహిస్తున్న గోవర్ధన్ బట్టార్ ఉత్తమ అర్చకుడిగా రాష్ట్ర రోడ్డు రవాణా యువజన,క్రీడాశాఖ మంత్రి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,ఆలయ ఈఓ రమణ సమక్షంలో ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ నేపథ్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ చౌదరి,దేవి తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో విశేష పూజలు,అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ గోవర్ధన్ భట్టార్ భక్తుల ప్రశంసలు అందుకుంటున్నారన్నారు.అదేవిధంగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.శ్రీవారి కృపాకటాక్షాలతో భవిష్యత్తులో ఆయన మరిన్ని అవార్డులు,ప్రశంసా పత్రాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.



## జిల్లా పెరేడ్ మైదానంలో వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలోని పెరేడ్ మైదానంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అట్టహాసంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,విశ్వ బ్రాహ్మణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా ఏర్పాటైన తర్వాత తొలిసారిగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బ్రహ్మాండంగా జరిగాయన్నారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయన్నారు.అదేవిధంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన అధికారులు,సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.జిల్లా అభివృద్ధిపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి,ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధికారుల ప్రసంగాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలకు హాజరవడం ఆనందంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు.





## రక్తదాన శిబిరానికి ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి కి ఆహ్వానం..

**రాజంపేట (ప్రజా సీమ):**

నెల 17వ తేదీన ఏపీయూడబ్ల్యూజే 70 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి హాజరుకావాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ రెడ్డిని, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసరెడ్డిని రాజంపేట ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మరెన్నో ఆవిర్భావ వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓబులేసు, నియోజకవర్గ కోశాధికారి కార్తీక్, తాలూకా అధ్యక్షులు రవిచంద్ర ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు త్రివిక్రమ్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి మందా శివయ్య, రాయలు, పసుపులేటి దుర్గయ్య, శ్రీనివాసులు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.




# రాత్రివేళల్లో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా..

### వాటర్ వర్క్స్ కార్మికులకు టార్చ్ లైట్లు అందజేత

**పీలేరు ప్రజాసీమ :**

పీలేరు గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందించేందుకు రాత్రివేళల్లో విధులు నిర్వహిస్తున్న వాటర్ వర్క్స్ కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి టార్చ్ లైట్లు అందజేశారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పీలేరు గ్రామపంచాయతీ అధికారి ఆధ్వర్యంలో నాయకులు ఈ టార్చ్ లైట్లను కార్మికులకు అందించారు.పీలేరు గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు బోరు మోటర్లను నిర్ణీత సమయాల్లో ఆన్ చేయడం, నీటి ట్యాంకులను నింపడం, ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా సక్రమంగా జరిగేలా పర్యవేక్షించడం వంటి పనులను వాటర్ వర్క్స్ కార్మికులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో బోరు మోటర్లను వదిలే సమయంలో చీకటి ప్రాంతాల్లో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి టార్చ్ లైట్లు అందించడం ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు, నాయకులు పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కార్మికులకు అవసరమైన పరికరాలను అందించడం ద్వారా వారి సేవలను గుర్తించడం అభినందనీయమని పలువురు అన్నారు. ప్రజలకు తాగునీటి సరఫరా సక్రమంగా అందించడంలో వాటర్ వర్క్స్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ఎండా, వానా, పగలు, రాత్రి అనే తేడా లేకుండా వారు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రజలకు కనీస మౌలిక వసతుల్లో ముఖ్యమైన తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడటానికి కార్మికులు చేస్తున్న కృషిని అభినందించారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సమయంలో టార్చ్ లైట్లు వారికి భద్రతతో పాటు పనులను సులభంగా నిర్వహించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ



సందర్భంగా పంచాయతీ అధికారులు, నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు మెరుగైన తాగునీటి సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, నీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు బోరు మోటర్లు, నీటి ట్యాంకులు, పైపులైన్లను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కేవలం జెండా ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా ప్రజలకు సేవలందిస్తున్న కార్మికులను గుర్తించి వారికి ఉపయోగకరమైన సామగ్రిని అందించడం ద్వారా వినూత్నంగా నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పీలేరు గ్రామపంచాయతీ అధికారులు, నాయకులు, వాటర్ వర్క్స్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పాడ తీర రక్షణ గోడకు మార్గం





### కొణిదెల పవన్ కళ్యాణ్‌కు మత్స్యకారుల పాలాభిషేకం

### రూ.323 కోట్లతో యు కొత్తపల్లి మండలం అమీనాబాద్-- నేమం వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ముందడుగు

**పిఠాపురం (ప్రజా సీమ ) :**

ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల చిరకాల కోరిక నెరవేరే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసిన సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి మత్స్యకారులు వినూత్న రీతిలో పాలాభిషేకం నిర్వహించారు. పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ సమీపంలో ఉన్న అమీనాబాద్ నుంచి నెమం వరకు సముద్ర కోతను అరికట్టి తీర ప్రాంత ప్రజలకు రక్షణ కల్పించేందుకు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు ప్రారంభమైన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ , కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు, జనసేన నాయకులు, కార్యకర్తలు సమక్షంలో అమీనాబాద్ హార్బర్ నుంచి సుమారు 500 మీటర్ల మేర సముద్రంలోకి వెళ్లి అలల మధ్య రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సముద్ర కోత కారణంగా ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు, ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సహకారంతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం ముందడుగు వేయడం ఎంతో సంతోషకరమన్నారు. రూ.323 కోట్లతో చేపట్టనున్న తీర రక్షణ గోడ నిర్మాణానికి అవసరమైన డిజైన్, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీ బాధ్యతలను ఐఐటీ మద్రాస్‌కు అప్పగించినట్లు తెలిపారు. నవంబర్ నెలలో రక్షణ గోడ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టేలా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

డీసీసీబీ చైర్మన్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ.. తమను నమ్మి ఎన్నుకున్న ప్రజలకు నిరంతరం సేవ చేయాలనే అంకితభావంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మత్స్యకారుల జీవనోపాధికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా వారి సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు.ప్రభుత్వాలు మారుతున్నా దశాబ్దాలుగా ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు సముద్ర కోత సమస్యతో తీవ్ర మనోవేదనకు గురయ్యారని, ఇప్పుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సహకారంతో శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. తీర రక్షణ గోడ నిర్మాణం పూర్తయితే ఉప్పాడ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందని తెలిపారు. మత్స్యకారుల తరఫున కృతజ్ఞతగా ఈ పాలాభిషేకం నిర్వహించడం గర్వకారణమన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప్పాడ మండల అధ్యక్షులు రావు అక్షయ్, ఆక్వా డైరెక్టర్ వంకా కొండబాబు, ఉప్పాడ జనసేన పార్టీ గ్రామ ఇన్‌చార్జ్ గంట విజయ్ కుమార్, అమీనాబాద్ గ్రామ ఇన్‌చార్జ్ పెరమళ్ల వీరేష్, మూలపేట గ్రామ ఇన్‌చార్జ్ రామిశెట్టి రాంబాబు, పొన్నాడ పంచాయతీ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పల్లేటి బాపన్న దొర, మత్స్యకార వికాస విభాగం వైస్ ప్రెసిడెంట్ మైలపల్లి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉమ్మిడి ఆమలేశ్వరి, యు.కొత్తపల్లి మండల మత్స్యకార నాయకులు సూరాడ నాగేశ్వరరావు, యు.కొత్తపల్లి మండల జనసేన నాయకులు, కార్యకర్తలు, ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు పాల్గొన్నారు.

# మంత్రి చేత సేవా పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉంది







**- అన్నమయ్య డీఐపిఆర్ఓ బి.హరినాథ్ నాయక్ హర్షం**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

కీర్తిశేషులు చెంగమ్మ ఆశీస్సులు,కీర్తిశేషులు బుక్యా చవాలా నాయక్ (రిటైర్డ్ వీడీఓ) క్రమశిక్షణ,నిజాయితీ,సేవాభావంతో వారి ముగ్గురు కుమారులు ప్రభుత్వ సేవల్లో రాణిస్తూ కుటుంబానికి గర్వకారణంగా నిలుస్తున్నారు.వారి మొదటి కుమారుడు భూక్య మురళీమోహన్ పుత్తూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా,రెండవ కుమారుడు బి.త్యాగరాజు తంబళ్లపల్లిలో మండల విద్యాశాఖ అధికారిగా,మూడవ కుమారుడు బి.హరినాథ్ నాయక్ అన్నమయ్య జిల్లాలో సహాయ సమాచార పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా మురళీమోహన్‌కు విజయవాడలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా,త్యాగరాజు,హరినాథ్ నాయక్‌లకు మదనపల్లె బీటీ కళాశాల మైదానంలో రాష్ట్ర మంత్రి,అన్నమయ్య జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందాయి.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు తమ తమ శాఖల్లో ఉత్తమ సేవలకు ఒకే రోజు ప్రశంసా పత్రాలు అందుకోవడం విశేషంగా నిలిచింది.తల్లిదండ్రులు అందించిన విలువలు,క్రమశిక్షణ,సేవాభావానికి ఇది ప్రతిఫలంగా నిలిచింది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma